శ్రీ రమణ జ్యోతి
ఫిబ్రవరి 2021

ఈ సంచికలో ...

Sri Ramana Jyothi
February 2021

IN THIS ISSUE ...


1. డా॥ కే.యస్. గారి 79వ ప్రవచనం — డా॥ వి. రామదాస్ మూర్తి 3
2. శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్) — జి. శ్రీహరిరావు 9
3. శ్రీరమణ మహర్షి భక్తాగ్రేసరులు — మల్లాది ఫణిమాల 11
4. మనోనాశము — డా॥ వి. రామదాస్ మూర్తి 17
5. The Champion of Women — Dr. K. Subrahmanian 25
6. Kavyakantha's Ramana Chatvarimsat — V. Krithivasan 34
7. How I came into the fold of Sri Bhagavan — G.V. Rama Rao 37


**Events in Sri Ramana Kendram in February 2021**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 24th - Wednesday - Punarvasu Satsang - 6.00 - 7.00 p.m.

(Devotees may please note that due to Social distancing, satsangs are being held online. For details please contact Kendram Office)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

# ఆది గురువు

డా॥ కే.యస్. గారి 79వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

రేపు గురుపూర్ణిమ. ఎంతో ముఖ్యమైన రోజు. దాన్ని వ్యాస పూర్ణిమ అని కూడ అంటారు. ప్రతి ఒక్కరూ గురువుకు కృతజ్ఞతలు తెలపాల్సిన దినం. వేదవ్యాసుడు అని కూడ పిలువబడే ఆయన మన ఆది గురువు. 'వ్యాస' అంటే ఒక వ్యాసం అని అర్థం. ఈ చక్కని వ్యాసం విశదమైన విభాగాలతో వుంటుంది. దానికి ఒక మొదలు, మధ్య, చివరి భాగాలు వుంటాయి. మొట్టమొదట ఒకటే వేదముండేది. కాని వేదం ఒక పెద్ద గ్రంథంగా వుండడం వల్ల ప్రజలకు దాన్ని చదవడం చాలా కష్టంగా వుంటుందన్న భావన వ్యాసునికి కలిగింది. అందుకే దాన్ని ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వవేదం అంటూ నాలుగు భాగాలుగా విభజించాడు. వ్యాసుడు మహాభారతం, పురాణాలను కూడ రచించాడు. మన ఆదిగురువు కారణంగా మనకు ఎంతో మత వాఙ్మయం అందుబాటులోకి వచ్చింది.

## గురు పరంపర

వ్యాసుని తండ్రి పరాశరుడు, భగవాన్‌ది పరాశర గోత్రం. అందుకే మహర్షిని 'పరపరాశర గోత్ర సంభవామ్' అని కావ్యకంఠులు ప్రస్తుతించేవారు. మన గురుపరంపరలో వ్యాసుడు, అతని కుమారుడు, మనకు శ్రీమద్భాగవతాన్ని అందించిన శుకుడు,

గౌరపాద, గోవిందపాద పరంపరలో చేరినవారు. కావ్యకంఠుల వారి ప్రకారం తరువాతి గురువు ఆదిశంకరులు అంటూ 'పశ్చాద్ బోధకళావిధూత తిమిర శంకాపహ శంకర' అని పేర్కొన్నారు.

'శంకర' అంటే 'మేలు చేయువాడు' అని అర్థం. మన భారత దేశం కోసమే కాదు, సకల మానవాళికి, మేలుచేయడం కోసం శంకరులవారు అవతరించారు. ఆయన 'లోక శంకరులు' అందుకే 'శృతి, స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం, నమామి భగవద్పాదం శంకరం' అని స్మరిస్తాము. శంకరులు వేదాల నిధి, నిక్షేపం, శృతి, స్మృతి పురాణాల నిధి. తెలుసుకొనవలసిన వాటి నంతటిని ఎరిగివున్న వాడు. కుశాగ్ర బుద్ధితో బాటు గొప్ప మేధావియే గాకుండ ఆయన మూర్తీభవించిన కరుణ. అందుకే "ఎంతో కాలం తరువాత వ్యాసునితో పోల్చగలిగిన స్థాయికి చెందిన వారు శంకరులు" అని కావ్యకంఠ గణపతి ముని వర్ణించారు. ఆదిశంకరుల రూపంలో శివుడే భువికి దిగి వచ్చారు.

తమ ముప్పై ఏళ్ళ జీవిత కాలంలో ఆదిశంకరులు మన కోసం ఎంతో చేశారు. కాలినడకతో దేశమంతట పలుసార్లు పయనించి వేదాల ఔన్నత్యాన్ని నిర్ధారపరిచి, దేశంలోని నాలుగు మూలల, నాలుగు శంకర మఠాలను స్థాపించారు. మనం బదరీ, కేదారినాథ్ లకు వెళ్ళినప్పుడు, ప్రతి ఒక్కరితో కూడ మనం ఏకత్వాన్ని అనుభవిస్తాము. మీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారనీ, మరింకెవరో గుజరాతీలనీ అనిపించదు. ఇక కాశీకి వెళితే, గంగాజలాన్ని తీసుకొచ్చి రామేశ్వరం దగ్గర సముద్రంలో కలపాలి. అలాగే, మొదట

రామేశ్వరం వెళ్ళి వుంటే సముద్రపు నీటిని తీసుకెళ్ళి, కాశీలో గంగానదిలో కలపాలని ఆచారం. ఇంతకు ముందు జాతీయ సమగ్రతను గురించి మాట్లాడక పోయినప్పటికీ, మతానికి ప్రాధాన్యతను ఇవ్వడం జరిగేది.

## దేశ సమగ్రత

బద్రీనాథ్ దేవాలయంలో అర్చకులెవరు? అక్కడివారు ఉత్తర భారతం నుండి వచ్చినవారు కాదు. ఆయన కేరళ నుండి వచ్చిన నంబూద్రి. ఒక నంబూద్రీ కుటుంబాన్ని కేరళ నుండి తీసుకెళ్ళగా, ఆ కుటుంబపు అనువంశీకులు ఈనాటికీ అక్కడ పూజలు చేస్తారు. శతాబ్దాలుగా ఈ సంప్రదాయం సాగుతోంది. "ఇది నా స్వస్థలం, నా మతం, నా సంస్కృతి అంటూ ఆలోచించవద్దు" అని శంకరులు అంటుండేవారు. ఇలా జాతీయ సమగ్రత అన్న పదాన్ని వాడకుండ దాన్ని ప్రోత్సహించేవారు. వ్యక్తిత్వపరమైన భావన లేకుండ, వసుధైక కుటుంబకం అన్న సూత్రం ఆధారంగా జరిగేది. అందుకే 'శంకరం, లోకశంకరం' అని చెబుతుంటాం. స్వయంగా శంకరాచార్యులే ఒక నంబూద్రి అని అంటారు.

ఈ దేశం మూర్ఖంగా ప్రజలను కొల్లగొట్టేవాళ్ళు, మానభంగం చేసే దుర్మార్గులు మొదలైన వాళ్ళతో నిండిపోయిందని ప్రజలు అనుకోవడం వింటుంటాం. అలాంటిది లేదు. దేశంలోని ప్రజలు చాలా మంచివారు. రైతులు మనందరి కోసం పొలం దున్ని ఆహారాన్ని సమకూరుస్తున్నారు. చెప్పాలంటే దేశం అంతగా భయపడాల్సిన స్థితిలో లేదు. ఎన్నో మంచి విశేషాలను మనం

చూస్తుంటాం, వింటుంటాం. ఉదాహరణకు పది రూపాయలు కూడ ఇవ్వలేని వారు పేదల అన్నదానం కోసం అంటే ఇరవై రూపాయలు ఇవ్వడానికి వెనుకాడడు. మన దేశంలో సగటు మనిషికి బంగారు హృదయం. మనం లోకాః సమస్తాః సుఖినోభవంతు అంటాం. లోకమంటే భారత దేశం మాత్రం కాదు, ప్రపంచం మొత్తం అని అర్థం.

మన ఆదిగురువు వ్యాసమహర్షి అని కావ్యకంఠ పేర్కొంటూ, వ్యాసుని తరువాత శంకరాచార్యులనే ఆదిగురువుగా గుర్తించారు. శ్రీశంకరుల తరువాత చాలాకాలం నుండి ఖాళీగా వున్న గురుపీఠం తమ గురువైన భగవాన్ అధిష్ఠించడానికి ఇప్పుడు సిద్ధంగా వుందని అన్నారు. ప్రభూ! చాలాకాలం నుండి ఖాళీగా వున్న గురుపీఠం సుబ్రహ్మణ్య అవతారులైన మీరు అధిష్ఠించడంతో ఎంతో ఆనందపడుతోంది.

## గురువు చేసే మేలు

రేపు గురుపూర్ణిమ (వ్యాస పూర్ణిమ) రోజున మనమందరం మన గురువుకు కృతజ్ఞతలు తెలుపుకుంటాం. గురువు వ్యక్తపరిచే కనికరాన్ని మాటల్లో వర్ణించలేము. అందుకే గురువే బ్రహ్మ, గురువే విష్ణువు, గురువే మహేశ్వరుడు. కారణం గురువు మనకు చేసే మేలును మనం కనీసం ఊహించలేము. ఒకప్పుడు భగవాన్ ''గురుకృప మనకు తెలియకుండానే మనలో దూరి పనిచేస్తుంది. అలా తాము చేయబోతున్నామని ఆయన తెలియనివ్వరు. మన

ఎఱుకలోకి రాకుండ జరిగేది జరుగుతుంది.

కొన్ని సమయాలలో మనం అసాధారణమైన శాంతిని అనుభవిస్తాం. దానికి కారణం మనం మరింత సాధన చేసినందువల్ల ననుకుంటాం. అది నిజం కాదు. మన సాధనతో బాటు గురువు యొక్క అనుగ్రహం కూడ తోడు కావడంతో అలా జరుగుతుంది. సాధన ఎంత తీవ్రమైనదైనప్పటికి, గురుకృప లేనప్పుడు శాంతి లభించదు.

సబ్బుతో మనం రోజూ శరీరాన్ని శుభ్రం చేసుకుంటాం. మంచి నాణ్యమైన సబ్బు ఏదో కొంటాం. కాని నీళ్ళు లేకుంటే, సబ్బు ఉపయోగ పడదు, తడి లేకుండ సబ్బు నిరుపయోగం. కాని మంచినీటిని వాడి కూడ శరీరాన్ని శుభ్రపరచుకోవచ్చు. ప్రయత్నం మంచిదే కాని, గురుకృప అనే నీళ్ళు ఉంటే తప్ప ప్రయత్నం ఫలించదు. శాంతి లభించదు. నిజానికి గురుకృప ధారాళంగా వుంటే ప్రయత్నం చేయాల్సిన అవసరం కూడ వుండదు. ఉదాహరణకు, మనం జలపాతం క్రింద నిలబడితే, కొన్ని నిముషాల్లోనే మొత్తం శరీరం శుభ్రమవుతుంది. ఏ సబ్బు అవసరమూ వుండదు. మనసులో అలాంటి భావన రావడానికి కూడ గురువు తమ కృపను ప్రసరింప జేయాలి.

## అగుపించని అనుగ్రహం

అప్పుడప్పుడు ఫలానా వ్యక్తి అదృష్టవంతుడు అంటాము. అతడు చేస్తున్న వాటికి, లభించే వాటికి సంబంధం వుండదు. 'అదృష్టం' అంటే ఏమిటో విశదంగా మనం చెప్పలేము. సంభవించే

ప్రతిదానికీ భగవంతుని కృపయే కారణమని భగవాన్ చెబుతారు. మనం కొన్నింటిని మంచివి అనుకుంటాం, మరి కొన్నింటిని చెడ్డవి అనుకుంటాం. మన పరిమితమైన అవగాహన వల్ల అలాగ అనుకుంటాం. ఉదాహరణకు ప్రస్తుతం మనం మంచి పరిణామం అనుకునేది అలాగే ఎల్లప్పటికీ మంచిది గానే వుండకపోవచ్చు. మీరు ఒక ఉద్యోగానికి దరఖాస్తు పెట్టుకుంటారు. అది లభించక పోతే దేవుడు నన్ను దయతో చూడ లేదనుకుంటాం. పదేళ్ళ తరువాత ఆ కంపెనీ మూతపడిందని మీకు తెలుస్తుంది. అప్పుడు "ఇంకా నయం. అప్పుడు ఉద్యోగం రాకపోవడం మంచిదయింది. అందులో చేరివుంటే నేను ఇప్పుడు నిరుద్యోగిగా మిగిలేవాడిని" అనుకుంటారు.

పరిమితమైన మనసుతో గురుకృపను అవగాహన చేసుకొనడం కుదరదు. కృప వుండడం అంటే జీవితంలో అన్నీ మంచివే జరుగుతాయి అన్న భావన పనికిరాదు. హెచ్చు, తగ్గులు ఉండనే వుంటాయి. కాని మనం మనఃపూర్వకంగా గురువు యొక్క శరణాగతి చెందితే, ఆయన కృప కారణంగా జరిగే ప్రతిదీ ఆయన ఇచ్ఛగా అంగీకరిస్తాము. ఆ నమ్మకం సంపూర్ణంగా ఏదో మేధోపరంగా కాదు, భావోద్వేగంతో ఏర్పడిన క్షణంలో మన భుజాల మీద నుండి బరువు తొలగిపోతుంది. శాంతి లభిస్తుంది.

రేపటిదినం గురువుకు అంకితం చేయదగిన రోజు. చాతుర్మాస్యం జరుపుకునే సన్యాసులకు పూజాదికార్యక్రమాలు జరుగుతాయి. మనం మరింత దీక్షతో గురుచింతన చేయాలి.

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు

## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

1939 ప్రాంతంలో ఒక నిశ్చయానికి వచ్చాను. 1941 సంవత్సరంలో వకాల్తాపని పూర్తిగా మానేసి, చిత్తూరు నివాసం ముగించి, జీవితాంతం శ్రీ భగవాన్ దగ్గరే కాలం గడపాలని నిర్ణయించుకున్నాను. అవసరమైనప్పుడు పిల్లల దగ్గరకు గానీ, యితర బంధువుల దగ్గరకు గానీ వెళ్ళవచ్చు అనుకున్నాను. నా వినతి మేరకు ఆశ్రమాధికారులు, ఆశ్రమ ప్రాంగణంలో ఒక్క గది నిర్మించుకోవడానికి అనుమతించారు. ఇలాంటి అనుమతి చాలా అరుదుగా యివ్వబడుతుంది. ఇంతకు ముందు కేవలం మేజర్ చాడ్విక్కు గారికీ, యోగి రామయ్య గారికి మాత్రమే యీ అనుమతి లభించింది. చాలామంది శ్రీమంతులూ, ఆశ్రమాభివృద్ధికి యెంతో తోడ్పడిన వారు యిలాంటి అనుమతికి యెంతైనా ధనం వెచ్చించ గలిగి యుండేవారు. కానీ వారికి అనుమతి లభించలేదు. ఏ కారణం వల్లనో నాకు మాత్రం యీ అనుమతి లభించింది. నేను చేసినదల్లా ఆశ్రమానికి 350 రూపాయలు మాత్రమిచ్చాను. అంతే! దానితోనే కట్టడం, ఎలెక్ట్రికల్ సామగ్రీ అన్నీ వచ్చేశాయి. నాకు గుర్తున్నంత వరకూ జూన్ 1940 నాటికి ఆ గది తయారై పోయింది. ఎన్నో విషయాలు యెంతో యాదృచ్ఛికంగా జరిగిపోయినట్లు కనిపించాయి. వాస్తవం మట్టుకు, శ్రీ భగవాన్ దగ్గరే వుండాలని

నా మనోవాంఛ అని వారికి తెలిశాక, వారి కరుణ వెల్లి విరిసింది. అన్ని అవాంతరాలూ తొలిగిపోయాయి. నా అభీష్టం నెరవేరేలాగా చూశారు శ్రీ భగవాన్. నాకు ఆ గది యేర్పడటమే కాక, నా పిల్లలు కూడా సంతృప్తికరంగా వారి జీవితాలల్లో స్థిరపడిపోయారు. నిశ్చింతగా నేను శ్రీ భగవాన్ దగ్గర నివసించడానికి నాకు అవకాశం లభించింది. ఆశ్రమంలో నాకు ఆశ్రయం యివ్వడంతో బాటు, నాకు భోజన సౌకర్యం కూడ లభింప చేశారు. ఆశ్రమమే నా గృహం అయిపోయింది. ఐతే, ఆశ్రమానికి నేనెట్టి యిబ్బందీ - ఆర్థికంగా గానీ, యితరత్రాగానీ - కలుగజజేయదనేది ప్రత్యేకముగా చెప్పనవసరము లేదు. ఆశ్రమానికి వచ్చిన వారిని కొద్దిరోజులు మాత్రమే ఉండనిస్తారనే విషయం తెలిసినవారికి, శ్రీ భగవాన్ నాపై యెట్టి కరుణ కురిపించారో అవగతమవుతుంది. అందరినీ కొద్ది రోజులు, కొంతమందిని కొద్ది వారాలు, ఎంతో విశేషమయిన పరిస్థితులలో బహుకొద్దిమందిని కొన్ని నెలలు వుండనిచ్చేవారు. ఎవరినీ శాశ్వతంగా వుండనివ్వడం జరగని పని. ఇలాంటి ఏర్పాటు కేవలం శ్రీ చాడ్విక్ గారి విషయంలోనే జరిగింది. అయితే వారు కూడా కొద్ది నెలలలో తమ భోజన యేర్పాట్లు తామే చేసుకున్నారు

(సశేషం)

**తత్త్వము లన్నిటికంటెను వేఱుగానిదియు, దేహము కంటెను వేరగునదియు, అవ్విధముగనే 'నే'నను దానికంటే నభిన్నంబయిన చైతన్యం బంతట వ్యాపించియున్నది.**

- శ్రీదేవీకాలోత్తరము

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# చగన్‌లాల్ వి. యోగి

**మల్లాది ఫణిమాల**

ఎవ్వరైనా ఆత్మసిద్ధి పొందాలి అంటే దానికి గురువు అనుగ్రహము చాలా ముఖ్యము. మరియు వారి ప్రయత్నము కన్నా, గురు నిర్ణయమే ముఖ్యమని మనకు చగన్‌లాల్ వి. యోగి చరిత్ర చెప్తుంది. ఎందుకంటే చగన్‌లాల్ ముందు, స్వామి రామతీర్థ, వివేకానందుల వలన ప్రభావితులైనప్పటికి, 38 ఏళ్ళ వయసు తరువాత విపరీత ధోరణితో నాస్తికులుగా మారిన వ్యక్తి. ఆయనకు అన్ని సందేహములు, సంశయములు తోచెడివి. దాంతో ఆయన మతాన్ని, దైవాన్నే కాక ప్రతి ఒక్కరిని సందేహించేవారు. ఈ పరిస్థితిలో ముందుగా ఆయన రమణమహర్షి గురించి విన్నారు. ఏది విన్నా, చూసినా, జరిగినా కూడా సంశయ, సందేహ చీకట్లలో మునిగిపోతున్న ఆయనకు ఆయన సంభాషణా చతురత వల్ల చాలామంచి స్నేహితులు, ముంబయిలో మంచి పేరు కలిగిన ఒక ప్రింటింగు ప్రెస్ ఉండేది. ఒకసారి ముంబాయిలో ఒక స్నేహితుడు మార్గంలో కలసి, నేను రమణమహర్షి వద్దకు వెళ్ళాను అని మహర్షి గురించి చెప్పి, విబూది ఇచ్చారు. చగన్‌లాల్ ఆ విబూది ప్రసాదమును తీసుకోలేదు సరే, ఆ మిత్రునిపట్ల జాలిపడ్డారు.

మళ్ళీ కొన్నాళ్ళకి మరో మిత్రుడు ఆయనకు "శ్రీమహర్షి" అనే పుస్తకము ఇచ్చి, చగన్‌లాల్‌కి, మహర్షి సాక్షాత్తు భగవత్

స్వరూపమని, ఒకసారి శ్రీరమణులని దర్శిస్తే మీ సందేహములన్ని తీరుతాయి అని నొక్కి చెప్పారు. సహజంగా ప్రెస్‌లో పని చేసుకునే వృత్తి వారైన శ్రీ చగన్‌లాల్ ఆ పుస్తకాన్ని చూడాలనుకున్నారు. ఇంకే ముంది ఈలోగా మరొకరి ద్వారా శ్రీ బి.వి. నరసింహస్వామి రాసిన “ఆత్మ సాక్షాత్కారము” అనే పుస్తకము వారి దగ్గరి కొచ్చింది. గురువు అనుగ్రహంతో ఆయన రమణులకు చిక్కబోతున్నారు అనడానికి ఇంక నిదర్శనం ఏంకావాలి. ఆత్మసాక్షాత్కారం పుస్తకం చదువుతుంటే కలిగిన సందేహాలను శ్రీ భగవాన్‌కు రాసేవారు. వారికి సమాధానాలు వచ్చినా, ఆయన 1938-39లో తిరువణ్ణామలై వెళ్ళారు.

అలా ఆశ్రమమునకు చేరుకున్న ఆయన సాయంత్రం భగవాన్‌ను కలిసినప్పుడు భగవాన్ వారిని ఉపదేశసారం పద్యాలను చదవమన్నారు. కాని చగన్‌లాల్ అయిష్టంగానే చదవడం మొదలు పెట్టినా కొంత చదివేసరికి భోజనం గంట మ్రోగింది. ఆ చదివే సమయంలో భగవాన్ మౌనంగానే వారిలో మార్పును తీసుకువచ్చి నట్లుగాను, తనలో మార్పును, తనలోని అజ్ఞానపు చీకటి పొరలు తొలగి కాంతిగా మారటాన్ని గమనించారు. భోజన సమయంలో భగవాన్ ప్రక్కన కూర్చుని భోజనం చేస్తున్నప్పుడు తాను అత్యంత మధురమైన విందును ఆరగించినట్లు శ్రీ చగన్‌లాల్ భావించారు. దాంతో ఆయన అక్కడ మూడు రోజులు గడపడం జరిగింది.

ఆ సమయంలో ఆయన తనలోని సంశయములన్ని తీరి పోయి ప్రక్షాళన గావించబడిన మనస్సుతో, సత్య స్వరూప దర్శన

మునకు అడ్డుగా ఉన్న బంధములన్ని తొలగిపోయి, పూర్తిగా మారిన మనస్సుతో, అంతకు ముందు తాను చీకటి కోణంలో గడపడం ఎంత వ్యర్థమైనదో తెలుసుకున్నారు. అలాగే భగవాన్ మహాత్ముని దర్శనము, సాంగత్యము, సంసారసాగరమును దాటించే నావ వంటిది అని సాక్షాత్తూ భగవానులే చెప్పినట్లుగా అన్నారు. అంతేకాక దర్శన మాత్రముననే తనయందు అజ్ఞానము, అవిశ్వాసము, భ్రాంతి, తొలగి "ఆధ్యాత్మిక జ్ఞాన" సూర్యుడు ఉదయించాడని, ఆ కాంతి తన యందు ఇంకను ప్రకాశవంతమగుచున్నదనియు అందుకు తానే ఉదాహరణగా చెప్పారు. అంతేగాక ఒకరిలో ద్వైతభావన నశించి, అందరి యందు, అన్నిటియందు సమత్వము కలిగి ప్రేమతో హృదయం నిండినటువంటి మహాత్ముని కనుక మనము కలువగలిగితే నిశ్చయముగా వారియందలి మనసు నశించి, సత్య దర్శనము కాంచుటలో దర్శనము ఎంతగా తోడ్పడునో చెప్పారు. చగన్‌లాల్‌కు ఒకసారి స్వప్నములో భగవాన్ తనను చేయిపట్టుకుని కొండశిఖరానికి తీసుకు వెళ్ళినట్లు, దానివలన తాను తప్పక లక్ష్యం సాధించగలనని నమ్మకము తనకు కలిగిందని చెప్పారు. పిమ్మట చగన్‌లాల్ భగవానులకు దూరంగా ఉండడం ఇష్టపడక, అరుణాచలం వచ్చెయ్యడానికి నిర్ణయించుకుని తన ప్రెస్‌ను అమ్మెయ్య దలచుకున్నప్పుడు 1945 నందు భగవానులే స్వప్నములో ఒక మిత్రుని చూపించి, అయిదు అంకెల ధరను గోడపై వేసి చూపించారు. మరునాడే చగన్‌లాల్ ప్రెస్‌కు వెళ్ళినప్పుడు కలలో కనిపించిన మిత్రుడు అక్కడ వేచి

ఉండడం చూసి అతనికే ప్రెస్‌ను అమ్మి అరుణాచలం వెళతాననగా ఆ మిత్రుడు, మీరు బెంగుళూరులో ప్రెస్ పెట్టుకుని వృత్తిని కొనసాగిస్తూ, వారాంతములలో భగవానులను కలుసుకొనవలసి నదిగా సలహా ఇచ్చారు. వెంటనే ఈయన బెంగుళూరు వెళ్ళి, అక్కడ ఒక మూతబడిన ప్రెస్ యజమానిని కలిసి తనకు ఆ ప్రెస్‌ను ఇమ్మని అడగ్గా, ఆయన చాలా పెద్ద మొత్తం చెప్పారు. వెంటనే చగన్‌లాల్ వారిని తనతో ఆశ్రమమునకి రమ్మని తీసుకు వెళ్ళారు. అక్కడ భగవానులకు తన సమస్యను చెప్పగా, భగవాన్ ఏమి చెప్పక ముందే ఆ యజమాని వీరు చెప్పిన ధరకే ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. ఆ ప్రెస్‌కు తన కోరికపై భగవాన్ దానికి ‘‘అరుణ ప్రెస్’’ అని పేరు పెట్టారు. ఆ విధంగా చగన్‌లాల్ ముంబయి వీడి బెంగుళూరులో స్థిరపడడం జరిగింది.

1948 సెప్టెంబరు 1వ తేదీన భగవానులు అరుణాచల ఆగమన స్వర్ణోత్సవ పత్రికను అచ్చువేయించదలచి ఆ పనిని అరుణాప్రెస్‌కు ఇచ్చారు. అది చాలా ఫోటోలతో ఉండి, సమయాభావము వలన తాను చేయలేనని భయముతో భగవానులను ఆశ్రయించగా, వారు నీ పనిని నీవు చేయి అని సెలవిచ్చారు. అది ఆజ్ఞగా భావించి నమ్మకమైన పనివారితో కలసి రాత్రి, పగలు పనిచేసి గోల్డెన్ జూబిలి సావనీర్ అనబడే అందమైన స్వర్ణోత్సవ సంచిక కాపీలను ఆగష్టు చివరలో భక్తుల మదిలో ఆనందం నిండేలా భగవానులకు అందజేశారు. భగవాన్ లాంటి సమత్వ భావన కలిగిన యోగులను తానెక్కడా చూడలేదని చగన్‌లాల్ అనేవారు. ఒకసారి పంజాబు నుండి ‘‘చ్యవన

ప్రాశలేహ్యం'' పార్శిల్ రాగా భగవాన్ దానిని అందరికి పంచమని ఒక్కరోజే పూర్తి కానిచ్చారు. భక్తులు భగవాన్ అది మీ ఆరోగ్యానికి పంపారు, అనగా భగవాన్ ఒక్కరే అంటే భగవాన్‌కు ఒక్కనోరే అనుకుంటున్నారా! అని భగవాన్ అడిగారు. అలాగే మరొకసారి ఒక భక్తుడు భగవాన్ కోసం బాగా నెయ్యివేసి కాల్చిన రొట్టి, పాలు, బత్తాయి రసము తీసుకుని రాగా శ్రీ భగవాన్ వాటివైపు చూడను కూడా లేదు. భగవాన్ తనపట్ల ప్రత్యేకతను అసలు అంగీకరించే వారు కాదు. ఇంతలో భక్తురాలొకరు, భగవాన్ మిమ్ములను సోఫాపై కూర్చొమ్మని ప్రార్థించగా అంగీకరించారు కదా! అలాగే ఇది కూడా మీ ఆరోగ్యానికే కదా! ఎందుకు అంగీకరించరు'' అని అడిగేసరికి భగవాన్ వెంటనే సోఫా దిగి క్రింద కూర్చున్నారు. ఇది చూసి బాధతో అందరూ ''భగవాన్ క్షమించండి! సోఫా పై కూర్చోండి'' అని ప్రాధేయపడసాగారు. భగవాన్‌తో అలా మాట్లాడిన భక్తురాలు కన్నీరు కారుస్తూ ప్రాధేయపడగా భగవాన్ నవ్వుతూ ''మీరు నన్ను సరిగానే చేయమని చెప్పారు'' అని పైన కూర్చునేందుకు నిరాకరించారు. ఇంతలో భగవాన్ పరిచారికులలో ఒకరు చొరవ చేసి భగవానును ఎత్తుకుని సోఫాలో కూర్చోపెట్టారు. అప్పుడు భగవాన్ దానికి అడ్డు చెప్పలేదు. అలాగే విదేశీ భక్తుడొకరు పెద్ద చాక్లెట్ భగవాన్ చేతిలో పెట్టగా, భగవాన్ దానిని పరిచారకునికి ఇచ్చి హాలులో ఎంతమంది ఉన్నారో అన్ని ముక్కలు చేసి అందరికి పంచాక చివరి ముక్క తాను తీసుకున్నారు.

భగవాన్ తన మోకాలు నెప్పులకు నూనె రాసుకునేవారు. ఒకసారి ఒక స్వామి ప్రదక్షిణ మార్గంలో బసచేసి, జబ్బులను నయం

చేయడానికి విబూది ఇస్తూ ఉండేవారు. భక్తులు ఆయనను చూసి, మహర్షిని చూడడానికి వచ్చేవారు. ఒకసారి భగవాన్ నూనె రాసు కుంటున్న సమయంలో కొందరు భక్తులు వచ్చి భగవాన్ తనకు తానే మర్దన చేసుకోవడం చూసి, వారికి నమస్కారమైనా చేయకుండానే వెళ్ళిపోయారు. భగవాన్ నవ్వి ఛలోక్తిగా, "తనకు తానే నయం చేసుకొనలేనివారు, ఇతరులకు ఏమి నయం చేస్తారు, అనుకుంటున్నారు" అన్నారు. కాని జ్ఞానియైన భగవాన్ సన్నిధిలో ఎందరికో అనారోగ్యం నయమవటం, సాధకులు నిజస్థితిని పొందటం సహజంగా జరిగిపోయేవి. కాని భగవాన్ అవి తమ వల్ల జరిగినట్లు ఒప్పుకునేవారు కాదు. అలాగే చగన్‌లాల్ కుమార్తె వివాహ విషయం లో కూడా భగవాన్ స్వయంగా సహాయపడడం జరిగింది. భగవాన్ వారిని భట్‌గారిని కలవమని చెప్పి, వారి కుమారునితో వివాహ నిశ్చయమునకు కారణభూతులయ్యారు. అలాగే వారికి కలిగిన పుత్రసంతానం కూడా భగవాన్ కృపే. గీతలో కృష్ణ పరమాత్మ చెప్పినట్లు ఆ కుటుంబం మొత్తము భగవాన్ పట్ల పరిపూర్ణ భక్తితో ఉన్నారు. ఆ విధంగా సంశయశీలి అయిన చగన్‌లాల్ వి. యోగి భగవానులకు పరిపూర్ణ శరణాగతి చెంది ఇహమందు, పరమునందు గురువు అనుగ్రహము నందుకుని చివరగా ఆనందాశ్రమము నందు స్థిరపడి రమణ నామామృత ధారలో మునిగి, నామాన్ని పలుకుతూ స్వామి రామదాసు, మాతాజీ కృష్ణాబాయిల సమక్షంలో పూర్తి స్పృహలో ప్రశాంతంగా శరీరాన్ని విడిచారు.

# మనో నాశము

(మౌంటెన్‌పాత్ జనవరి-మార్చి, 2017 సంపుటి 54, సంచిక 1)లో ''మనోనాశ'' అన్న శీర్షికతో ప్రచురించబడిన 'కీవర్డ్' యొక్క స్వేచ్ఛానువాదము)

**మూలం: డా. జాన్‌గ్రైమ్స్          అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి**

భక్తుడొకరు భగవాన్ రమణులతో ''యోగవాశిష్ఠము జీవన్ముక్తుని యొక్క చిత్తము (మనసు) అచలమైనది (చలనము లేనిది) అని చెబుతోంది'' అన్నారు. భగవాన్ జవాబుతో, ''అవును అచల చిత్తమే శుద్ధమనసు. జ్ఞాని మనసు శుద్ధమైనదని అంటారు. జ్ఞాని మనసు తప్ప బ్రహ్మన్ మరొకటి కాదని కూడ యోగవాశిష్ఠం చెబుతోంది. అందుకే బ్రహ్మన్ అంటే శుద్ధ మనస్సే అన్నారు. మరొక మాటలో చెప్పాలంటే, బ్రహ్మన్, ఆత్మ స్వరూప జ్ఞానం మొదలైనవి శుద్ధమనసుకు పర్యాయపదాలు. పవిత్ర గ్రంథాలలో మనో నాశానికి ఎన్నో పర్యాయపదాలు వాడబడ్డాయి: శుద్ధ మానస్, అఖండాకార వృత్తి (అవిచ్ఛిన్నమైన అనుభూతి), ప్రజ్ఞ (యాథార్థ జ్ఞానం) చిత్తవృత్తి విరోధం (మనసు యొక్క చాంచల్యత ఆగిపోవడం). జ్ఞాని యొక్క మనసు అలాంటిది.

## ఆత్మధ్యాస - శుద్ధ మనస్కుడు

మరొక సందర్భంలో ఒక భక్తుడు మహర్షితో మనోనాశము జరిగినప్పుడు వ్యక్తి ఇక ఏ చర్యలు, వ్యాపారాలు చేయ వీలుకాదని అర్థం ఇస్తుందని, అందువల్ల భయం కలిగించేదిగా ఉంటుందని అన్నారు. రమణులు, మనోనాశం జరిగితే వాళ్ళు తమ ఉనికినే కోల్పోతారని చాలామంది భావిస్తారు. కాని, మనోనాశమంటే భయ

పడవలసిన పనిలేదు. ప్రస్తుతం మనం మనసుగా భావించేది రజస్సు, తమస్సుల మేళనం (కూడిక). వాటిని తొలగించడం వల్ల మనసు పరిశుద్ధమౌతుంది. అలాంటి మనసే వ్యక్తి యొక్క యథార్థమైన సహజ స్వరూపం. ఆత్మధ్యాసతో శుద్ధమనస్కుడైన వ్యక్తి, కార్యాలు, వ్యాపారాలు చేస్తూనే ఉంటాడు. మామూలుకంటే ఇంకా మరింత శ్రద్ధతో చేస్తూ పనిలో మునిగిపోయిన అభిప్రాయాన్ని కూడ కలిగిస్తాడు. కాని తనలో ఏ మార్పూ కలగనట్లు ఎల్లప్పుడూ అద్వైతానందంలో మునిగివుంటాడు.

చాలామంది సాధకులు, ఆత్మన్వేషకులలో మనోనాశం యొక్క అర్థాన్ని గురించి తత్తరపాటు, గాభరా ఉంటాయి. సాధారణ పరిభాషలో ఆ పదాన్ని మనసు చనిపోవడం, లేదా ఉనికిని కోల్పోవడం అని అర్థం చేసుకుంటారు. అంటే, మొత్తం మనసు అసలు ఉనికి లేకుండపోతుందా, లేదా అహంపూరిత (అశుద్ధమైన మనసు) మనసు మాత్రమే నశిస్తుందా అన్న అనుమానం కలుగుతుంది. శుద్ధమైన మనసు, అశుద్ధమైన మనసు అనే సాధారణ నిర్వచనమే ఆ తత్తరపాటుకు కారణం. బంధముక్తికి మొత్తం మనసు నాశనం కావాలా లేదా అశుద్ధమనసు నశిస్తే సరిపోతుందా? ఇదీ ప్రశ్న.

మనోనాశానికి సాదృశమైన ఒక ఉదాహరణను మహర్షి ఇచ్చేవారు. ఒక వ్యక్తి తన ఎద్దును పశువుల కొట్టంలో ఉంచేవాడు. ఆ కొట్టం తలుపు తెరిచిపెడితే, ఆహారం కోసం ఎద్దు బయటికి వెళ్ళి తిరుగాడేది. అప్పుడప్పుడు దానికి తిండి లభించేది. కాని తరచు

పంటపొలంలో పడి మేయడం వల్ల చిక్కుల్లో పడేది. అప్పుడు పొలం స్వంతదారు రైతు ఎద్దును తరమడానికి కర్రలతో కొట్టడం, లేదా రాళ్ళు విసరడం చేసేవాడు. కాని ఎద్దు మళ్ళీ, మళ్ళీ పొలం లోనికి వెళ్ళేది, దెబ్బలు తిని బాధపడేది. ఎందుకంటే, దానికి పొలం యొక్క హద్దులను గురించిన జ్ఞానం లేదు. ఎద్దు అలవాటు ఆహారాన్ని వెదకడం, ఈ ఉదాహరణలో ఎద్దు మనస్సునీ, ఎక్కడి నుండి వచ్చి ఎక్కడికి వెళ్తుందో, అది హృదయమని, చెప్పేవారు. ఇక పంటపొలాల్లోనికి మేతకు పోవడం, బాహ్యమైన వస్తువులలో ఆనందాన్ని వెదికే మనసు యొక్క బాధాకరమైన వ్యసనమన్న మాట. బలవంతంగా ఎద్దు బయట తిరుగాడడాన్ని అదుపు చేయగలవు కాని ఎద్దు యొక్క తిరుగాడే మౌలికమైన అలవాటు వల్ల చిక్కుల్లో పడడాన్ని నియంత్రించలేవు. పలు ఆధ్యాత్మిక ప్రక్రియల సహాయంతో తాత్కాలికంగా మనిషి మనసును కట్టిపెట్ట గలిగినప్పటికి, ఆ అదుపును వదులు చేసినప్పుడు మనసు మళ్ళీ బాహ్యంలోనికి వెళ్ళి తిరుగాడుతుంది. మరిన్ని కుచేష్టలు చేసి బాధలు కొని తెచ్చుకుంటుంది. ఎద్దును కట్టి వుంచవచ్చు కాని ఎద్దు కోపం పెరుగుతుంది.

**బాహ్య సంచరణ**

రమణమహర్షి, ఆత్మవిచారణను, ఎద్దు నోటి దగ్గర గడ్డిని చూపినట్లుగా పోల్చారు. ఎద్దు గడ్డి దగ్గరికి వచ్చే కొద్ది, కొట్టం వైపుకు కదులుతూ వుంటే, ఎద్దు వెంబడే వస్తుంది. అలాగ కొట్టం లోపలికి ఎద్దును పంపవచ్చు. చేతిలోని గడ్డిని తినాలనే ఆశతో ఎద్దు అలా

కొట్టం దాకా వస్తుంది. లోపలికి వచ్చిన ఎద్దు కొట్టంలోని గడ్డిని యథేచ్ఛగా మేస్తుంది. కొట్టం తలుపు తెరిచిపెట్టి ఉంచితే, ఎద్దు ఎప్పుడైన బయటికి పోయి తిరుగాడవచ్చు. ఏ శిక్ష, అదుపూ వుండదు. కాని, ఎద్దు మాత్రం ఆహారం కోసం బయట తిరుగాడుతూ వుంటుంది, ప్రతిసారి బాధపడుతూ వుంటుంది కూడ. అలా ఎద్దు బయటికి పోయిన ప్రతిసారి, తిరిగి కొట్టంలోనికి వచ్చేలా ప్రోత్సహించాలి. అందులో బలవంతంగా లోపలికి తోయడం పనికి రాదు. ఎప్పుడో ఒకప్పుడు ఎంత మూర్ఖమైన ఎద్దైనా సరే, బయటకు పోయి తిరుగాడడం ఎప్పుడూ బాధకు దారితీస్తుందని, శిక్ష పడుతుందని, తెలుసుకుంటుంది. అప్పుడు తలుపు తీసిపెట్టి నప్పటికి, కొట్టం లోనే ఉండే గడ్డిని తింటూ హాయిగా ఉంటుంది.

ఈ విధంగా ఎద్దును వశపరచుకొనడాన్ని రమణులు ఆత్మ విచారణ ప్రక్రియగా పోల్చారు. బాహ్యవస్తువులపై ఆకర్షణ, ఇంద్రియాల విషయ గ్రహణాల కారణంగా తిరుగాడుతున్న మనసును ప్రతిసారి, మళ్ళీ కొట్టంలోనికి అంటే (ఎక్కడి నుండి బయలుదేరినదో అక్కడికి తిరిగివచ్చే స్థానం) హృదయంలోనికి పంపాలి. అది అక్కడ శాంతిని, ఆత్మానందాన్ని పొందుతుంది. బయట తిరిగినంతకాలం మనసు బాధలను అనుభవిస్తుంది. తిరిగి హృదయంలోనికి చేరిన తరువాత శాంతిని, మౌనాన్ని, అనుభవిస్తుంది. అలా అలవాటుపడిన మనసు తరువాత (కొట్టం) తలుపును ఎల్లప్పుడూ తీసివుంచినప్పటికి, బయట తిరుగాడక లోపల ఉండడాన్ని కోరుకుంటుంది.

ఆత్మలో స్థిరంగా ఉండాలంటే ఎఱుకతో మనసును అదుపులో ఉంచాలి. ఎద్దు (మనసు) బ్రతికి ఉన్నంత కాలం, తలుపు తెరవ బడి వున్నప్పుడు అది బాహ్యంగా తిరుగాడడానికి వెళ్ళే అవకాశం ఉంది. కాని శిక్షణ ఇస్తే, దానికి బయటికి వెళ్ళాలన్న ఆకర్షణ ఎప్పటికీ ఉండదు. అలాగే, మనసు స్వచ్ఛందంగా హృదయంలో ఉన్నప్పుడు బయటి ప్రపంచంతో మమేకం కాదు. చైతన్యం అప్పుడు మనసును నాశనం చేస్తుంది. ఆత్మ ఒక్కటే మిగులుతుంది. మనసులో నిగూఢ వాసనలు ఉన్నంత కాలం ఆత్మ దానిని పూర్తిగా నాశనం చేయలేదు. అంతేగాని బలవంతంగా మనసును అధీనం లోనికి తేజాలము. మనసు తనంత తానుగా మాయం కాదు. భగవత్కృప, ఆత్మ యొక్క శక్తి వల్ల మాత్రమే నాశం చెందుతుంది.

**సహజ సమాధి**

అహంపూరిత మనసు తిరుగులేకుండ ఆత్మలో చనిపోయి నప్పుడు సహజ సమాధి స్థితి ఏర్పడుతుంది. అయితే, జ్ఞాపకాలు సజీవంగా ఉంటూ, మనసు పూర్తిగా నాశం చెందడం అన్నది సాధారణ వ్యక్తి యొక్క మనసుకు విరుద్ధమైన భావనగా అనిపిస్తుంది. మనసు లేకుండ జ్ఞాపకాలు ఎలా మిగిలి ఉంటాయి? భగవాన్ రమణుల ప్రకారం, నాశనమైన మనసుతో 'ఆలోచనల' గురించి ఆలోచించేవాడు వుండడు, గ్రహించడానికి గ్రహించే వాడూ ఉండడు. ఆలోచనలు, జ్ఞాపకాలు ఇంకా మిగిలి వుండవచ్చుగాని, "నేను ఈ సంఘటనను గుర్తు ఉంచుకుంటున్నానడానికి అక్కడ ఎవరూ ఉండరు. ఆత్మలో యథేచ్ఛగా ఆలోచనలు, జ్ఞాపకాలు,

మిగిలివున్నప్పటికి, వాటిని తన స్వంతమైనవిగా భావించి, అనుభవించడానికి ఒక వ్యక్తి ఉన్నాడన్న ఊహ శాశ్వతంగా తొలగించి వేయబడుతుంది. అందుకే రమణులు దానిని 'చనిపోయిన మనసు' లేదా 'నాశం చేయబడ్డ మనసు' అన్నారు.

జ్ఞానులు కూడ సాధారణ వ్యక్తుల వలె ఆలోచిస్తున్నట్లు, జ్ఞాపకాలు తెచ్చుకుంటున్నట్లు కనిపిస్తారు. అంటే, జ్ఞానులకు కూడ ఈ కార్యాలు నిర్వర్తించడానికి ఒక మనసు ఉండాలి కదా? వాళ్ళు మనసుతో ముడిపెట్టక పోయినప్పటికి, మనసంటూ ఉండాలి, లేకుంటే ప్రపంచంలో 'కార్య, వ్యాపారాలు' నడిపించలేరు. ఈ తప్పుడు అభిప్రాయాన్ని కలిగిన వ్యక్తులు మనసులేని స్థితిలో పనులు నిర్వర్తించడం, నిర్ణయాలు తీసుకొనడం, అసాధ్యమని భావిస్తారు. ఎందుకంటే, వాళ్ళు నిరంతరంగా మనసును ఉపయోగించడానికి అలవాటుపడినవాళ్ళు.

జ్ఞానులు కూడ అలాగే చేస్తారని అనుకోవడం స్వాభావికమే. జ్ఞాని తన గురించి అలా అనుకోడు. ఆత్మ మాత్రమే వుందని భావిస్తారు. తన శరీరం నుండి ఉత్పన్నమయ్యే అన్ని కార్యాలు, మాటలు ఆత్మ ద్వారా మాత్రమే జరుగుతున్నాయని జ్ఞానికి తెలుసు. మధ్యలో 'దళారీ'లాగ మనసు అన్నదానికి ఆ చర్యలను ఆపాదించడు. ఆ మనోరహిత స్థితిలో ఎవరూ మానసిక సమాచార నిర్వహణ చేయరు, ఆ తదుపరి ఏమి చేయాలని నిర్ధారణ చేయరు.

## తప్పుడు అభిప్రాయాలు

తమ రచనలలో భగవాన్ 'మనోనాశం' అన్న దానిని 'విముక్త

స్థితి' అని వర్ణించారు. అంటే, ఇక ఏ అనుమానం లేకుండ నాశం చేయబడ్డ మనసు అని అర్థం. రమణుల ప్రకారం 'మనసు' అన్నది తప్పుడు ఊహ, పొరబడ్డ నమ్మకం. ఆలోచనలు, విషయ గ్రహణం వంటి మెదడు నిర్వహించే ప్రక్రియలు అన్నింటికి 'నేను' ఆలోచనలో (వ్యక్తిత్వ భావన) తానే స్వంతదారు అని నమ్మడంతో ఈ తప్పుడు అభిప్రాయాలు ఏర్పడుతాయి. ఆత్మ విచారణ ద్వారా మనసు మూలాలలోనికి లీనమైనప్పుడు మనసుకు అసలు ఎప్పుడూ ఉనికి లేదని తెలుస్తుంది.

కొన్ని సందర్భాలలో శ్రీరమణులు మనసును ఆహ్వానింపబడని వ్యక్తి ఒక పెళ్ళి సంబరంలో దూరడంతో పోల్చారు. అక్కడ గందరగోళం సృష్టించినప్పటికి, వధువు తరఫు వారు అతను వరుని తరఫు వాడనుకొని, వరుని వైపు వారు, వధువు తరఫు వాడు కాబోలు నని ఊరకుంటారు. మనసు శరీరానికి గాని ఆత్మకు సంబంధించి నది కాదు. అది ఎక్కడి నుండి వచ్చి ప్రత్యక్షమైనదో పరిశీలించని కారణంగా అది హక్కు లేకుండ వచ్చి ఆక్రమించుకుని ఇబ్బందులు కలుగజేస్తుంది. లోతుగా పరిశీలిస్తే, మెల్లగా జారుకుని మాయమౌతుంది.

భగవాన్ "ఇందులో మసును ఉపయోగిస్తున్నామన్నది నిజమే. మనసు సహాయంతోనే మనసును నశింపజేయగలమన్నది తెలిసిన విషయమే. కాని, మనసు ఉన్నదని ఒప్పుకుంటూ, దానిని నేను చంపదలచుకున్నానని చెప్పడానికి బదులు, మనసు యొక్క మూలాన్ని వెదకితే, అసలు మనసు లేదని తెలుస్తుంది. మనసు

అంతర్ముఖమైనప్పుడు అదే ఆత్మ అవుతుంది. అలాంటి మనసును 'అరూప' మనసు లేదా శుద్ధ మనసు అంటారు'' అని చెప్పారు.

''సాధకులు (అన్వేషకులు) తాత్కాలికంగా మనసును అచలం (మనోలయ) చేయడానికి, శాశ్వతంగా ఆలోచనలను నాశం (మనో నాశం) చేయడానికి మధ్య భేదాన్ని అరుదుగా గ్రహిస్తారు. మనోలయంలో ఆలోచనా తరంగాలు తాత్కాలికంగా అణిగి వుంటాయి. అలాంటి స్థితి ఒక్కొక్కసారి ఒక వెయ్యేళ్ళ దాక కూడ వుండవచ్చు! అలా అణగిన ఆలోచనలు మనోలయ ముగిసి నప్పుడు తిరిగి వెంటనే తలెత్తుతాయి. అందుకే సాధకుడు తన ఆధ్యాత్మిక ప్రగతిని జాగ్రత్తగా పరిశీలిస్తూ వుండాలి. అలా అచలంగా ఉంటున్న కాల వ్యవధుల కారణంగా పరిస్థితిని తప్పుడు అంచనా వేయరాదు. అలాంటి అనుభవం జరిగిన వెంటనే ఎఱుకతో అచల స్థితిని అనుభవిస్తున్నది ఎవరని విచారించాలి. ఒకవైపు మరో ఆలోచన చోటు చేసుకొనకుండ చేస్తూ, మరొకవైపు గాఢనిద్ర (యోగ నిద్ర) లేదా స్వీయ వశీకరణకు గురికాకూడదు. ఈ స్థితి లక్ష్యం వైపు పురోగమిస్తున్న లక్షణంగా భావించవచ్చుగాని, ఈ దశలోనే త్రోవ మోక్షానికీ, యోగనిద్రకు, కూడలిగా ఉంటుంది.

మోక్షానికి సులభమైన, సూటియైన, అతి శీఘ్రమైన మార్గం ఆత్మ విచారణామార్గం. అలాంటి విచారణ ద్వారా ఆలోచనా బలాన్ని లోతుగా పోనిచ్చి, మూలాన్ని చేరి, అందులో లీనమయ్యేలా చేయగలం. అప్పుడు అంతరాళంలో నుండి జవాబు అందుతుంది. అన్ని ఆలోచనలను నాశం చేసి శాశ్వతంగా అక్కడ ఉండిపోగలుగుతాము.

## The Champion of Women

(Talk 139B)

Dr.K.Subrahmanain

I was telling someone recently that Rajaji once said that the bravest person in the world is not a solider or anyone else, but a newly married girl or woman who leaves for her husband's place - leaving behind familiar surroundings, her parents, her brothers and sisters and then going to another totally unknown family. This is the bravest thing because she alone has to live with the other family. The mixed bundle of feelings she must experience on the day she leaves for her husband's place, and the trauma she experiences after reaching it cannot be described. We don't pay much attention to this move of the girl because in our society it is a daily occurrence. When a girl gets married and moves into her in-law's place, we think it is her duty to adjust to the new people and the new surroundings. What a lot of adjustment, it is!

When we read in the newspaper that some bride, a newly married girl, burned herself, we say it is unfortunate. We then begin to talk about the responsibility of the in-laws, and so on. I have seen several cases where the marriage broke up and the girl concerned committed suicide or left the husband and educated herself to stand on her own feet. Whenever we hear such stories, we feel sorry. In fact, when we think deeply about this, we must realize that it is not just the husband's parents who are responsible for the girl's death - the whole society is responsible. We are all

responsible because while we talk about the rights of women, there are people who just don't have any respect for them. There are men who think that women only exist to serve them. Some who profess to do *sadhana*, think it is the responsibility of the wife to bring the coffee to them. They don't even bother to take the tumbler, and put it in the sink, or wherever else it is to be placed - they believe it is the wife's job.

In the *Ramayana*, when Rama broke the bow, the wedding of Sita and Rama was arranged. Janaka (*yapatyamstri)*, Sita's father, said:

*iyamseetaa mama sutaasaha dharma charltava*

*praticchaenaambhadramtepaanimgrihneeshvapaaninaa*

He said, "The person who is going to marry you is my daughter, Sita."

*saha dharma charltava*: She is going to perform the *dharmic* duty of a wife.

*saha dharma*: She will help you in performing your duty, and therefore, you call her *sahadharmini;* one who is there to help you in performing your duty.

Most people think the woman has no role to play. This, however, is not true. If we think that we can order about our women as we like, we are greatly mistaken. The way Bhagavan treated women must be an example for us. His consideration for women was extraordinary. One morning, he found a woman standing outside the *Ashram* after 11:30 - when lunch was over. He enquired why she was standing there, and if she had had her lunch. The people standing

nearby said, "No, but she will have it soon." Bhagavan asked them why she hadn't had lunch with everyone else, and they informed him that since she had her monthly periods, she would only be eating after everyone else had eaten. They said, "We have to prepare some special food for her. According to the *sastras*, she can't eat the food that had been prepared for us." Bhagavan asked them, "Is it a sin to have periods? This is *stree dharma*. In fact, they should be the people to be asked to eat first. And you are asking her to eat after all of us have eaten. That is very wrong." He also said that they should not continue the practice of preparing special food for women who were having their periods, and then insisting that they eat after everyone else had eaten. He said, "Please ask her to come in. I want you to feed her now from the food we have eaten. She should not be kept waiting." Some very orthodox people present said it was wrong to serve her the food that everyone else had eaten. They also said, "If you do this Bhagavan, some people will stop coming to the *Ashram*." Bhagavan replied, "It doesn't matter. I am not interested in people coming to the *Ashram*. What we are doing is grossly unfair. Religion which has no compassion, spirituality which has no consideration for human beings is not spirituality. I will not leave this place until you serve her in my presence." Everyone was embarrassed. They could not do anything. The woman was asked to come; a leaf was laid out for her, and the cooks were asked to serve. She was almost in tears.

The orthodox people who were present were very unhappy with the stand that Bhagavan had taken. Someone suggested, “Don’t tell other people what happened today.” Bhagavan overheard this, turned around, and said, “Why not? We have not committed any sin. You tell everyone that this is what happened. Don’t keep it a secret.” Another person remarked that it would bring a bad name to the *Ashram*. Bhagavan told them not to worry about the bad name; they were doing the right thing, and they would continue to do it. Bhagavan said, “Hereafter, you should not treat any woman like this.” This is something truly extraordinary.

People often used to debate whether women could do *japa,* and whether they could become *sanyasis.* Even at that time, there were some people in the *Ashram* who would oppose the ideas of Bhagavan, but he would ignore them. Bhagavan maintained that there should be no distinction between men and women in certain matters. He said that women could do self-enquiry (*koaham*) and women *sanyasinis* should be given the same burial as men *sanyasis.* Some said that *sanyasinis* should not have a *samadhi.* Bhagavan said there is no distinction between a realised man and a realised woman. Whenever somebody said something bad about women, Bhagavan would say that they are not in any way inferior to men. Because of what he practised, people ultimately accepted it.

Bhagavan’s concern for women was touching. When the *Ashram* was established, people had to be given breakfast at 7:00, lunch at 11:30, and then dinner at 7:30, day after

day. There was no holiday. Bhagavan used to get up at 3:00 in the morning every day, go to the kitchen, and help the people with the cooking until 4:00. He used to do the difficult manual tasks like grinding chutney and would never allow the women to do anything that was difficult. He would ask them to stir the *sambar* or the *rasam*. At 4:00, he would go to sit on his couch. Some women were unhappy about this because they had to cook in the kitchen, while the men conversed with Bhagavan in the hall. Bhagavan would ask them why they worried about it. The women used to say, “We are unable to sit in the hall with the other people and meditate. We have to cook in the morning and in the evening. We are unhappy that we are not allowed to sit before Bhagavan.” He used to say, “You are very lucky. Without you, how can we all eat? You are doing a great service. Don’t think that everyone has to do meditation. You are serving the devotees.” Then, he said to one of the women devotees, “You don’t have to come to the hall to meditate. You can also mediate while working in the kitchen. You may be cutting vegetables or something, but your mind can meditate. Think of God and recite some verse or the other. You will be doing the same thing as the other people in the hall will be doing; but you will be doing something extra because you will also be doing work. These two need not be separated.”

Spirituality that doesn’t have concern for other people is not spirituality. There should be a sense of equality, and there should be mutual help. This also doesn’t mean that one should help all the time, and the other should accept

it. Bhagavan used to lift the big vessels with *sambar* and *rasam*; he would never have the womenfolk do that. He told them to do the smaller tasks. That was his concern for them. He never talked about this a great deal, but he set an example. Bhagavan used to help all the cooks, irrespective of whether they were men or women. He would never ask anything from anyone. Whatever he could do himself, he would do. This is something we should keep in mind - there must be mutual cooperation.

Manu had the highest regard for women, and he felt that society too should have a similar view. He believed where women are not treated with respect, the Goddess of Wealth, Lakshmi, will not dwell. Swami Vivekananda used to say that we are a great country where we worship God not just as a he, but as a she as well - Amba. But unfortunately, we have not progressed as a country because in our day-to-day life, we don't pay enough respect to our women. Whatever might be the drawbacks of western countries, the important thing is that there is mutual respect for everybody, not just a few people.

Gandhiji was an extraordinary person, and there is not going to be another like him for several centuries. But even he, with all his greatness, for various reasons, was most unreasonable in the first few years of his married life. He has written that he was most unfair in the treatment of his wife, Kasturba, especially when they were in South Africa, a foreign country where she had no relatives of her own. Once, when Kasturba refused to clean the lavatory, Gandhiji was so upset that he asked her to get out of the

house. Later on, he did repent and learnt from the experience. He championed women's causes. The man who had had conventional notions of a wife, changed completely and felt that women should be given greater freedom. Perhaps because of Gandhiji's influence, thousands of women joined the freedom struggle, and some of them became great leaders.

